ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 27.05.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ ఈరోజు ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం రెండు గంటలకు 49.35 శాతం ఓటింగ్ నమోదైంది.
2. సికింద్రాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.
3. గత దశాబ్ద కాలంలో నరేంద్ర మోది ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ ను జమా ఖర్చుల నుంచి వ్యూహాత్మక సమానత్వ పంపిణీ కార్యాచరణ వరకు సమూలంగా మార్పు చేసిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
4. రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల్లో ఉష్ణోగ్రతలు రెండు, మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

ఎమ్మెల్సీ పోలింగ్

వరంగల్ – ఖమ్మం – నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ఈ సాయంత్రం శాంతియుతంగా ముగిసింది. 4 లక్షల 63 వేల 8వందల 39 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లలో

49.53 శాతం మంది ఓటర్లు ఈ మధ్యాహ్నం 2 గంటలకు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ఈ ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఈ మధ్యాహ్నం 12 గంటలవరకు 29.30 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల ముఖ్య అధికారి కార్యాలయం తెలియజేసింది. 12 జిల్లాల్లోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. 52 మంది అభ్యర్దులు బరిలో ఉన్నారు. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఇలా ఉండగా.. స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ పై కాంగ్రెస్ నాయకులు దాడి చేసారని ఆయన పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగడంతో నార్కెట్ పల్లిలో ఉద్రిక్తత నెలకొంది. ఆయన సహచరులతో కలిసి ధర్నాలో కూర్చున్నారు. తరువాత పోలీసులు అశోక్ కు భద్రతను కల్పించారు.

పిఎన్

రాష్ట్ర అవతరణ

జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. జూన్ 2 ఉదయం గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన లో ప్రాణాలు కొల్పోయిన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్ల పై ఈ రోజు సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ, పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించడంతో పాటు, ప్రజలకు సందేశమిస్తారని తెలిపారు. ఆదే రోజు సాయంత్రం 7 గంటల నుండి ట్యాంక్ బండ్ పై రాష్ట్రంలోని అన్ని

కళారూపాలతో పెద్ద ఎత్తున కార్నివాల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ట్యాంక్ బండ్ పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేసి హస్త కళలు, చేనేత, స్వయం సహాయక బృందాలు తయారు చేసిన పలు వస్తువుల స్టాళ్లు, ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

PN

సీతారామన్

నరేంద్రమోది ప్రభుత్వం గత పదేళ్లలో కేంద్ర బడ్జెట్ రూపురేఖలు మార్చివేసిందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పారదర్శకత, సమర్ధత, పరిపాలనా సామర్థ్యం లక్ష్యంతో ప్రభుత్వం జమా ఖర్చులు లెక్కల నుంచి వ్యూహాత్మక, సమానత్వ పంపిణీ కార్యాచరణ వరకు బాధ్యతతో సమూల మార్పులు చేసిందని అన్నార. సామాజిక మాధ్యమం ఎక్స్ లో ఆమె ఒక సందేశం ఇస్తూ... గత కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఏ ప్రభుత్వంతో పోలిస్తే, ఎన్డిఎ ప్రభుత్వం ఎంతో మెరుగ్గా పని చేసిందని తెలిపారు.

ఎన్.ఎస్.డి.

PM INTERVIEW

దేశీయ ప్రతిభను ప్రోత్సహించడం, ఉపాధిని కల్పించడం ఆత్మ నిర్భర్ భారత్ vision లక్ష్యమని ప్రధానమంత్రి, సీనియర్ బిజెపి నేత నరేంద్ర మోదీ అన్నారు. ఒక వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధానమంత్రి మాట్లాడుతూ...ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా దాదాపు 38 లక్షల కోట్ల రూపాయలను ప్రజలకు బదిలీ చేసామని మోదీ అన్నారు. రాష్ట్ర యంత్రాంగాల దర్యాప్తులపై ప్రముఖంగా ప్రస్తావిస్తూ తమ ప్రభుత్వం అవినీతిపై ఉక్కు పాదం మోపుతుందని,

అనుమానాల ఆధారంగా కాకుండా సాక్ష్యాల ఆధారంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. తమ ప్రభుత్వం తన ప్రతి నిర్ణయంలో దేశానికి మొదట ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.

ఎన్.ఎస్.డి.

DOT – SMS

సంచార్ సాథీ కార్యక్రమం ద్వారా SMS మోసాల నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు హోంమంత్రిత్వ శాఖలోని  టెలికమ్యూనికేషన్స్ విభాగం చర్య తీసుకుంది. గత మూడు నెలల్లో 8 SMS హెడర్లను ఉపయోగించి 10 వేలకు పైగా మోసపూరితమైన సందేశాలను పంపినట్టు గుర్తించినట్టు కమ్యూనికేషన్స్ విభాగం తెలిపింది. ఈ 8 SMS హెడర్ల యాజమాన్యాలను బ్లాక్ లిస్ట్ లో పెట్టినట్టు తెలియజేసింది. ఈ సంస్థలకే చెందిన మొత్తం 73 SMS హెడర్లు, వెయ్యి 522  SMS కంటెంట్ టెంప్లేంట్లను కూడా బ్లాక్ లిస్టులో పెట్టారు.

ప్రెసిడెంట్

స్వార్థం లేకుండా చేసే ప్రజా సేవను అంతర్గత ఆధ్యాత్మిక సామాజిక భావనగా భావించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రజల మంచి కోసం చేసే దానం ఆధ్యాత్మిక విలువల్లో అతి ముఖ్యమైన గుణమని అన్నారు. కొత్త ఢిల్లీలో భారత్ మండపంలో బ్రహ్మా కుమారీస్ నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఆధ్యాత్మికత జాతీయ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.

ఆధ్యాత్మిక శక్తి నిజమైన శక్తి అని, ఆధ్యాత్మిక విలువలు అన్ని మతాలు ప్రజలను ఒకరితో ఒకరిని కలుపుతుందని రాష్ట్రపతి అన్నారు.

ఎన్.ఎస్.డి.

న్యూ లా

150 ఏళ్ల బ్రిటీష్ కాలం నాటి చట్టాలను 2023 భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టాలు సమగ్రంగా మార్చేస్తాయని నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ Prof Srikrishna Deva Rao అన్నారు. ఈ విషయాన్ని జులై 1 నుంచి అమల్లోకి వస్తున్న ఈ కొత్త నేర చట్టాలు ప్రతిఫలిస్తున్నాయని అన్నారు. ఫోరెన్సిక్ పరిజ్ఞానానికి, జీరో FIR కు ప్రాధాన్యత పెంచుతూ నేర చట్టాలలో మార్పులను తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కేంద్ర సమాచార ప్రసార శాఖకు చెందిన పత్రికా సమాచార కార్యలయం పిఐబి మూడు కొత్త నేర చట్టాలపై హైదరాబాద్ వార్తాలాప్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా, సెంట్రల్ డిటెక్టివ ట్రైనింగ్ ఇనస్టిట్యూట్ - CDTI డైరెక్టర్ N రాజశేఖరన్ మాట్లాడుతూ, సంస్థాగత నేరాలను కొత్త చట్టాల పరిధిలోకి తీసుకురావటం వల్ల పలు నేరాల విచారణ వేగవంతం అవుతుందని అన్నారు. అలాగే, మాబ్ లించింగ్ ను మొదటి సారి నేర చట్టాల పరిధిలోకి తెచ్చినట్లు వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ మాజీ IGP, E దామోదర్ మాట్లాడుతూ దేశ ప్రజల అకాంక్షలను ప్రతిఫలించేలా చేసిన ప్రయత్నమే నూతన నేర చట్టాలని పేర్కొన్నారు. కేసుల పరిష్కారానికి సమయ పరిమితిని కూడా ఈ కొత్త చట్టంలో విధించారనీ పేర్కొన్నారు. పిఐబి అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ... భాదితుల హక్కులను పరిరక్షించేందుకు కొత్త క్రిమినల్ చట్టాలను బలోపేతం చేసినట్టు చెప్పారు.

పిఎన్.

వెదర్

తెలంగాణలో వచ్చే ఐదు రోజుల్లో రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత పెరగవచ్చని రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల్లో పొడి వాతావరణం నెలకొని ఉండవచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో పలు ప్రాంతాల్లో వచ్చే నెల 1 , 2 తేదీల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశంఉంది. రాష్ట్రంలో పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో నిన్న అత్యధికంగా 44.8 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

పి.ఎన్

రెయిన్స్

తెలంగాణలో  నిన్న రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన  ఈదురు గాలులు, వర్షం కారణంగా 13 మంది మరణించారు. హైదరాబాద్ తో సహా అనేక జిల్లాల్లో గట్టి ఈదురుగాలులతో పాటు, గట్టి వర్షాలు అతలాకుతలం చేశాయి. చెట్లు నేలమట్టం అయ్యాయి. విద్యుత్ స్తంభాలు, కమ్యూనికేషన్ టవర్లు దెబ్బతిన్నాయి. రవాణా, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. నాగర్ కర్నూల్ జిల్లాలో ఏడుగురు చనిపోయారు. హైదరాబాద్ ప్రాంతంలో నలుగురు, మెదక్ లో ఇద్దరు చనిపోయారు. మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, సంగరెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడ్డాయి.

పి.ఎమ్

ఈరోజు దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదితో పాటు, పలువురు ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. కొత్త ఢిల్లీలోని శాంతివనంలో, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సీనియర్ నాయకులు సోనియాగాంధీ, పండిట్ నెహ్రూ 60వ వర్ధంతి సందర్భంగా ఈ ఉదయం పుష్పాంజలి ఘటించారు.
ఎన్.ఎస్.డి.

అసిఫాబాద్

నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చే ఉద్దేశంతో నూతనంగా తీసుకువచ్చిన మూడు చట్టాలపై పోలీసులు అవగాహన పెంచుకొని ఆచరణలో పెట్టాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాలపై జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు..

పిటిసి అసిఫాబాద్

కామారెడ్డి – ధాన్యం కొనుగోళ్లు

కామారెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తికావచ్చిందని ఇంకా 40 కేంద్రాలలో మాత్రమే ధాన్యం మిగిలి ఉందని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు అన్నారు.

ఈరోజు కామారెడ్డిలోని  గురు రాఘవేంద్ర రైస్ మిల్, మాచారెడ్డి మండలంలోని భవానిపేటలో శైవి రైస్ మిల్, లక్ష్మి గణపతి ఆగ్రో రైస్ మిల్, తదితర రైస్ మిల్లులను పౌర సరఫరాల ఇంచార్జ్ జిల్లా మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్లతో కలిసి సందర్శించారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

కరీంనగర్

వచ్చే నెల నాలుగో తేదీన కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపును జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది.

పిటిసి కరీంనగర్

**MLC POLLING:** Polling for the Warangal-Khammam-Nalgonda graduates' MLC by-election ended peacefully this evening. More than 49.53 percent of the 4,63,839 graduate voters exercised their franchise by 2 PM in the Warangal-Khammam-Nalgonda graduates' MLC by-election. Polling began at 0800 hours and will be ended at 4 PM. According to Chief Electoral Office, voter turnout was 29.30 percent at 1200 hours. Voters from the constituency, which spans 34 Assembly constituencies in 12 districts cast their ballots at 605 polling booths. There are 52 candidates in fray. The counting of votes will be held on June 5. Meanwhile

tension prevailed at Narketpally when an independent candidate Palakuri Ashok resorted to dharna in front of the police station alleging that the Congress leaders attacked him. Along with his followers, he held sit-in at Narketpally police station. Later police provided him security.---PN/12

**WEATHER:** The maximum temperature is likely to rise gradually by 2-3 degrees Celsius in Telangana during the next five days, Meteorological Centre said in its daily weather report today said dry weather is likely to prevail in the state during the next five days. Light to moderate rain or thundershower is likely to occur at isolated places over Telangana on June 1 and 2. Rain occurred at one or two places over Telangana. The highest maximum temperature of 44.8 degrees Celsius was recorded at Adilabad yesterday, the report added.---PN/7

**RAIN:** As many as 13 people were killed in separate incidents as heavy rain accompanied by thunderstorms and lightning lashed several parts of Telangana yesterday night. Heavy rains coupled with strong gales wreaked havoc in several districts including state capital Hyderabad. The downpour along with thunderstorms under the impact of severe cyclonic storm uprooted trees, damaged electricity and communication towers and disrupted transport and power supply. Nagarkurnool district alone accounted for seven deaths. Four deaths were reported from various parts of Hyderabad and two from Medak.. Rain coupled with gales also hit Mahabubnagar, Jogulamba-Gadwal, Wanaparthy, Yadadri-Bhongir, Sangareddy and Vikarabad districts.---PN/ 10

**PRESIDENT:** President Droupadi Murmu today said that working with the spirit of public welfare while rising above selfishness, is a social expression of inner spirituality. She said, doing charity for the public good is one of the most important spiritual values. President Murmu was addressing the gathering at the National Launch of Spiritual Empowerment for a Clean and Healthy Society at a function organised at Bharat Mandapam in New Delhi by Brahma Kumaris. The

President said that holistic well-being is possible only on the basis of a healthy mentality. President Murmu said that spiritual empowerment is real empowerment and spiritual values connect people of all religions to each other. ---NSD/9

**PM:** Prime Minister Narendra Modi today paid homage to former Prime Minister Pandit Jawaharlal Nehru on his death anniversary. In a social media post, Modi paid tributes to Nehru. Congress president Mallikarjun Kharge, senior party leader Sonia Gandhi along with others paid tributes to Nehru on his 60th death anniversary at his memorial at Shanti Van in Delhi.. ---NSD/5

**SITHARAMAN:** Union Finance Minister Nirmala Sitharaman said today that over the last decade, the Narendra Modi government has reshaped the Union budget from a mere record of expenditures to a strategic blueprint for equitable distribution with a vision of transparency, efficiency and effectiveness in governance. Sitharaman said in a detailed post on X said this is starkly contrasts the @INCIndia-led UPA government's repetitive practice of hiding the deficits through off-budget borrowings and issuance of 'Oil Bonds', which somewhat covertly shifted the fiscal burden to future generations.---X/8

**PM-INTERVIEW:** Prime Minister and senior BJP leader Narendra Modi said that under the Atmanirbhar Bharat vision, the aim is to promote indigenous talent and increase employability. In an interview to a news agency, Mr. Modi said, over 38 lakh crore rupees have been transferred to people through the Direct Benefit Transfer. Highlighting on the investigations by state machineries, He said that aim of the government is based on ‘zero tolerance’ and ensure evidence based action and not on perception. The Prime Minister emphasized that 'nation first' is at the centre of government's every decision. ---NSD/8

**DOT-SMS:** The Department of Telecommunications and the Ministry of Home Affairs has taken action to protect citizens from potential SMS fraud through the Sanchar Saathi initiative. The Ministry of Communications said, it was noted that

more than ten thousand fraudulent messages were sent using eight SMS Headers for sending fraudulent communications in the past three months. It said, the Principal Entities which were owners of these eight SMS Headers were blacklisted. All the 73 SMS Headers and one thousand 522 SMS content templates owned by these Principal Entities have been blacklisted.---NSD/8

**ACCIDENT:** Eight people have been killed in two separate accidents in Andhra Pradesh today. According to police a car overturned after hitting a road divider in Tirupati district, killing four persons and injuring two others. The accident occurred on Puthalapattu-Naidupeta highway near Chandragiri mandal this morning. The car was on its way to Vellore from Nellore. The deceased were all residents of Nellore district. Four persons died and another was injured in a separate accident in Krishna district. According to police, a car rammed into a truck coming from the opposite direction after hitting the divider killing four persons traveling in the car. The accident occurred in Bapulapadu mandal on Chennai-Kolkata National Highway. The car was heading towards Tamil Nadu from Kovuru. The injured was admitted to Vijayawada government hospital. ---MidDay (**Only for Urdu)/12**

**AYUSH PROGRAM:** The Ministry of Ayush, in collaboration with the All India Institute of Ayurveda (AIIA), is hosting a sensitization program at the AIIA campus in New Delhi. This event aims to facilitate information sharing between the insurance sector and Ayush healthcare providers and includes the presence of CEOs and CMDs of General Insurance Companies as well as Ayush Hospital owners. The program aims to encourage collaborations that enhance the accessibility and affordability of Ayush treatments for the public and promote holistic health and wellness across the country. Speaking on the occasion, Ayush Secretary, Vaidya Rajesh Kotecha, called it a landmark day for Ayush and insurance coverages.---NSD/10 (**Only for Urdu**)

**DAY:** Chief Secretary A Santhi Kumari said the State Formation Day celebrations would be organized in a spectacular manner at Parade Grounds in Secunderabad on June 2. Chief Minister Revanth Reddy will first pay floral tributes at Telangana Martyrs Memorial at Gun Park and later take part in the celebrations at Parade Grounds. At a high-level review meeting convened with senior officials at Secretariat today, Chief Secretary said the Chief Minister would unveil the State song and later address the gathering. A carnival would be organized on Tank Bund where artistes from different parts of the State will perform. A police band troupe with over 5,000 personnel will also perform on the occasion. Eighty stalls with handloom products and food stalls would be set up on Tank Bund. The Election Commission of India (ECI) already gave permission to the State government to conduct the celebrations.---PN/12

**HEADLINES:**

1. Polling for the Warangal-Khammam-Nalgonda graduates' MLC by-election ended peacefully this evening. By 2PM 49.35% voting recorded.
2. The State Formation Day celebrations to be organized in a spectacular manner by the State Government at Parade Grounds in Secunderabad.
3. Union Finance Minister Nirmala Sitharaman says that over the last decade, the Narendra Modi government has reshaped the Union budget from a mere record of expenditures to a strategic blueprint for equitable distribution.
4. The maximum temperature is likely to rise gradually by 2-3 degrees Celsius in Telangana during the next five days in the State,

**ORDER**

MLC POLLING --- DAY --- SEETHARAMAN --- PM --- PM-INTERVIEW --- DOT SMS

**BREAK**

ACCIDENT ---- WEATHER --- RAIN --- PRESIDENT --- AYUSH PROGRAM --- OTHER ITEMS IF ANY……..

**<u>NEW LAW:</u>** NALSAR University of Law Vice Chancellor Prof. Prof. Srikrishna Deva Rao said three new Criminal laws namely –Bharatiya Nagarik Suraksha Sanhita-2023, Bharatiya Nyaya Sanhita-2023 and Bharatiya Sakshya Adhiniyam-2023 are aimed at replacing 150-year old British era laws and strengthening the criminal justice system in the country. Speaking at the VARTALAP - Media workshop on the three new Criminal Laws- organized by the Press Information Bureau (PIB), Hyderabad to sensitise the journalists, Prof. Rao said the new Criminal Laws, notified by the Union Government to come into force from 1st July focus on justice rather than punishment and ensure victim-centric justice and ensure a speedy delivery of justice. Former IG of police, Andhra Pradesh E Damodar said the new criminal laws are towards fulfilling people's aspirations, he laid emphasis on how the new criminal laws will aid the country use modern technology in its criminal justice system. N. Rajashekara, IPS, Director, CDTI laid emphasis on the changes made in new criminal laws. Smt. Shruti Patil, Additional Director General, PIB in her inaugural address said the new criminal laws have been revamped to protect the rights of the affected individuals and to effectively conduct the trial of crimes. ---PN/17